## డీఎస్సీ – ఎస్‌జీటీ తెలుగు

# కవుల పరిచయాలు – రచనలు

**డీఎస్సీలో ఎస్‌జీటీ, తెలుగు పండిట్ ఉద్యోగాల కోసం నిర్వహించే పరీక్షలో కవుల పరిచయాలు, వారి కాలాలు, రచనలు–శైలి, బిరుదులు వంటి అంశాలు కీలకంగా ఉంటాయి.. కాబట్టి ఆయా అంశాలను సమగ్రంగా ప్రిపేర్ కావడం వల్ల మంచి స్కోర్ సాధించవచ్చు.. ఈ నేపథ్యంలో కొంత మంది కవులకు సంబంధించిన వివరాలు..**

ఈ అంశం కోసం 6 నుంచి 10 తరగతుల తెలుగు పాఠ్య పుస్తకాలను చదవాల్సి ఉంటుంది. అయితే కొత్తగా సిలబస్ మారిన నేపథ్యంలో అభ్యర్థులు మరింత సాధన చేయాలి.

### నన్నయభట్టు

కాలం: 11 వ శతాబ్దం

ఆస్థానం: రాజరాజ నరేంద్రుడు (1022–1061)

సంస్థానం: రాజ మహేంద్రవరం

బిరుదులు: 1. ఆదికవి 2. వాగను శాసనుడు

రచనలు: 1. ఆంధ్రశబ్ద చింతామణి 2. మహాభారతం

అలభ్య రచనలు:

1. చాముండికా విలాసం 2. ఆంధ్ర విజయం

కవితా రీతులు:

1. ప్రసన్న కథా కవితార్థ యుక్తి 2. అక్షర రమ్యత 3. నానారుచిరార్థ సూక్తి నిధిత్వం

### నన్నెచోడుడు

కాలం: 1130 (12వ శతాబ్దం)

పాలన: ఒరయూరు పురాధీశ్వరుడు

బిరుదులు: 1) కవిరాజ శిఖామణి 2) టెంకనాదిత్య 3) వివేక బ్రహ్మ

గురువు: జంగమ మల్లికార్జునుడు

రచన: కుమార సంభవం

విశేషం: ప్రథమాంధ్ర ప్రౌఢ ప్రబంధం

సాహిత్య చరిత్రలో 12వ శతాబ్ద కాలాన్ని శివకవి యుగం అంటారు.

### మల్లికార్జున పండితుడు

కాలం: 1160

వ్యవహార నామం: పండితారాధ్యుడు

ప్రాంతం: గోదావరి మండలం, ద్రాక్షారామం

www.sakshieducation.com

గురువు: కోటిపల్లి ఆరాధ్య దేవుడు

రచనలు: 1) శివతత్త్వ సారం (తెలుగు శతకం) 2) శ్రీగిరి మల్లికార్జున శతకం (అలభ్యం)

సంస్కృత రచనలు:

1) రుద్ర మహిమ 2) గుణ సహస్ర మాల 3) అమరేశ్వరాష్టకం 4) బసవ గీతాలు

శివకవి, కవి మల్లునిగా ప్రసిద్ధి

## పాల్కురికి సోమనాథుడు

కాలం: 1160 – 1240

ప్రాంతం: వరంగల్ జిల్లా జనగామ దగ్గర పాలకుర్తి

ప్రసిద్ధి: 1) శైవ కవిత్రయంలో ఒకరు 2) దేశి కవితోద్యమకారుడు 3) ద్విపద ప్రక్రియకు ఆద్యుడు

విశేషం: సంస్కృతాంధ్ర, కన్నడ భాషల్లో పండితుడు

రచనలు: 1) అనుభవ సారం 2) చతుర్వేద సారం 3) చెన్నమల్లు సీసాలు 4) వృషాధిప శతకం

లఘు కృతులు:

1) బసవ రగడ 2) నమస్కార గద్య 3) పంచప్రకార గద్య 4) శరణు బసవ గద్య

5) బసవాష్టకం 6) బసవోదాహరణం

ద్విపద కావ్యాలు:

1) బసవ పురాణం 2) పండితారాధ్య చరిత్ర 3) మల్లమదేవి పురాణం(అలభ్యం)

సంస్కృత గ్రంథాలు:

1) సోమనాథ భాష్యం 2) రుద్ర భాష్యం 3) త్రివిధ లింగాష్టకం 4) వృషభాష్టకం

5) బసవోదాహరణము

కన్నడ గ్రంథాలు:

1) సద్గురు రగడ 2) చెన్న బసవ రగడ 3) శరణు బసవ రగడ

రచనా శిల్పం: అల్పాక్షరాల అనల్పార్థ రచన

## తిక్కన

కాలం: 1205–1288 (13వ శతాబ్దం)

ఆస్థానం: మనుమ సిద్ధి

సంస్థానం: విక్రమసింహపురి (నెల్లూరు)

బిరుదులు: 1) కవిబ్రహ్మ 2) ఉభయ కవి మిత్రుడు

ప్రసిద్ధి: 1) హరి హరనాథ తత్త్వ సిద్ధాంత ప్రతిపాదకుడు 2) నానా రసాభ్యుదయోల్లాసి

రచనా శిల్పం: సజీవ పాత్ర సృష్టి

కవితా రీతులు:

1) నాటకీయత 2) రసాభ్యుచిత బంధము



www.sakshieducation.com

రచనలు: 1) నిర్వచనోత్తర రామాయణం (మనుమసిద్ధికి అంకితం)

2) మహాభారతం (హరిహర నాథునికి అంకితం)

అలభ్య రచనలు:

1) విజయ సేనం 2) కృష్ణ శతకం 3) కవి సార్వభౌమ ఛందస్సు

వ్యవహారనామం: సోమయాజి

## మూలఘటిక కేతన

కాలం: 1200 – 1280

బిరుదు: అభినవ దండి

రచనలు: 1) దశ కుమార చరిత్ర (తొలి తెలుగు కథాకావ్యం)

2) ఆంధ్రభాషా భూషణం (తొలి తెలుగు స్వతంత్ర వ్యాకరణం)

3) విజ్ఞానేశ్వరీయము (తొలి తెలుగు ధర్మశాస్త్ర గ్రంథం)

కేతన దశకుమార చరిత్రను తిక్కనకు అంకితమిచ్చాడు.

## మారన

కాలం: తిక్కన సమకాలికుడు

విశేషం: తిక్కనకు శిష్యుడు

రచన: మార్కండేయ పురాణం (దీన్ని ప్రథమాంధ్ర మహాపురాణం అని పిలుస్తారు. అష్టాదశ పురాణాలలో మార్కండేయ పురాణం ఏడవది) నాగయ గన్ననికి మార్కండేయ పురాణాన్ని అంకితమిచ్చాడు.

## గోన బుద్ధారెడ్డి

కాలం: 13వ శతాబ్దం

బిరుదులు: 1) కవి కల్పతరువు 2) కవిలోక భోజుడు

రచన: రంగనాథ రామాయణం (తెలుగులో మొదటి రామాయణం)

కవితాశైలి: సరళం

## ఎర్రన

కాలం: 1280–1364 (14వ శతాబ్దం)

జన్మస్థలం: గుడ్లూరు (నెల్లూరు మండలం)

బిరుదులు: 1) శంభు దాసుడు 2) ప్రబంధ పరమేశ్వరుడు

ఆస్థానం: ప్రోలయ వేమారెడ్డి (1325–1353)

సంస్థానం: అద్దంకి

కవితాశైలి: సూక్తి వైచిత్రి

రచనలు: 1) రామాయణం (అలభ్యం) 2) హరి వంశం 3) భారతారణ్య పర్వ శేషం
4) నృసింహ పురాణం

అలభ్య రచనలు:

1) కవి సర్ప గారుడము (ఛందో గ్రంథం) 2) నీలకంఠేశ్వర శతకం
3) నృసింహ శతకం

## నాచన సోమన

కాలం: క్రీ.శ. 1300–1380

ప్రాంతం: కడప జిల్లా

ఆస్థానం: హరిహర బుక్కరాయలు

బిరుదులు: 1) నవీన గుణస నాథుడు 2) సంవిధాన చక్రవర్తి 3) సాహిత్య రస పోషణ
4) సకల భాషా భూషణుడు 5) సర్వజ్ఞుడు 6) సకలాగమ వేది
7) అష్టాదశ పురాణార్థ విదుడు 8) అష్టభాషా కవిత్వ శ్రీ

రచనలు: 1) ఉత్తర హరివంశము(1340 ప్రాంతం)

అలభ్య రచనలు:

1) ఆది పురాణం 2) వసంత విలాసం 3) హరి విలాసం 4) హర విలాసం

## శ్రీనాథుడు

కాలం: 1385–1475

జన్మస్థలం: కాల్పట్టణం

బిరుదు: కవిసార్వభౌముడు

ఆస్థానం: రెడ్డి రాజులు

కవితా రీతి: కమనీయ శైలి

రచనలు: 1. మరుత్తరాట్చరిత్ర 2. శాలివాహన సప్తశతి 3. పండితారాధ్య చరిత్ర
4. శృంగార నైషధం 5.హర విలాసం 6. భీమేశ్వర పురాణం
7. కాశీఖండం 8. శివరాత్రి మహాత్మ్యం 9. పలనాటి చరిత్ర 10. క్రీడాభిరామం

అలభ్య రచనలు:

1. నంద నందన చరిత్రము 2. ధనుంజయ విజయం
3. కాటమ రాజు కథ (ద్విపద కావ్యం) 4. దేవీ విజయం 5. వల్లభాభ్యుదయం
6. మానసోల్లాసం 7. మధుసేనం

www.sakshieducation.com

–క్రీడాభిరామం తెలుగులో వెలసిన మొదటి సాంఘిక కావ్యం. తొలి తెలుగు వీధి రూపకం కూడా.

## పోతన

కాలం: 1420–1480

నివాసం: బమ్మెర (ఓరుగల్లు)

బిరుదులు: 1. సహజ పండితుడు 2. నిగర్వ చూడామణి

ప్రసిద్ధి: 1. శబ్దాలంకార ప్రియుడు 2. వైష్ణవ భక్తి తత్పరుడు

కవితా శైలి: మధుర కవితా నిర్మాణం (అతి మధురం)

రచనలు: 1. వీరభద్ర విజయం 2. నారాయణ శతకం (అలభ్యం)

3. భోగినీ దండకం 4. మహాభాగవతం

పోతన తొలి కృతి: వీరభద్ర విజయం. ఇది తన బాల్య రచన

–తన కృతిని నరులకు అంకితం చేయనని ప్రతిజ్ఞ చేసిన తొలి తెలుగు కవి– పోతన

## పిల్లలమర్రి పినవీరభద్రుడు

కాలం: 15వ శతాబ్దం

ఆస్థానం: సాళువ నరసింగ రాయలు

రచనలు: 1. శృంగార శాకుంతలం 2. జైమినీ భారతం

అలభ్య రచనలు:

1. అవతార దర్పణం 2. నారదీయ మహా పురాణం

3. మాఘ మహాత్మ్యం 4. మానసోల్లాస సారం

వాణీ నా రాణి అని ఆత్మవిశ్వాసాన్ని ప్రకటించినది ఇతడే.

www.sakshieducation.com